# వివిధ సభలలో తెలంగాణ భావజాల వ్యాప్తి

## Telangana Movement & State Formation తెలంగాణ భావజాల వ్యాప్తిలో వివిధ సభలు

భారతదేశంలో ఒక ముఖ్యమైన సామాజిక-రాజకీయ తిరుగుబాటు తెలంగాణ ఉద్యమం, ఆంధ్ర ప్రదేశ్ నుండి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం దశాబ్దాల పోరాటాల ఫలితంగా ఉద్భవించింది. 21వ శతాబ్దం ప్రారంభంలో ఊపందుకున్న ఈ ఉద్యమం, ప్రాంతీయ గుర్తింపు మరియు ఆకాంక్షల కథనాన్ని రూపొందించిన ఆందోళనలు, నిరసనలు మరియు రాజకీయ పరిణామాల శ్రేణితో గుర్తించబడింది. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలను వ్యక్తీకరించడంలో మరియు ప్రచారం చేయడంలో కీలక పాత్ర పోషించిన రాజకీయ మరియు రాజకీయేతర రెండు సమావేశాల ద్వారా తెలంగాణ సిద్ధాంతాల/భావ జాల వ్యాప్తిని గుర్తించవచ్చు.

### తెలంగాణ జనసభ, తెలంగాణ స్టూడెంట్ ఫ్రంట్

- ప్రత్యేక రాష్ట్రం కోసం 1997లో గాదె ఇన్నయ్య (ఇన్నారెడ్డి) తెలంగాణ ప్రజాపార్టీని స్థాపించారు.
- ఇదే సమయంలో వచ్చిన లోకసభ మధ్యంతర ఎన్నికలలో తెలంగాణ ప్రజాపార్టీ తెలంగాణ వాదంతో పోటీచేసి ఓటమి పొందింది.
- ఈ ఓటమితో నిరాశ చెందిన ప్రజాసంఘాలు రాజకీయాలకు, ఎన్నికలకు అతీతంగా తెలంగాణ ఉద్యమాన్ని చేపట్టాలని భావించారు.
- అలా భావించిన వారు ఆకుల భూమయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని రాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్లో 1998 జూలై 5,6 తేదిలలో సదస్సును నిర్వహించారు.
- ఈ సమావేశానికి హాజరైన ఇతర రాష్ట్రాల నాయకులు:

1. యాసిన్ మాలిక్ (ఆల్ పార్టీ హురియత్ కాన్ఫరెన్స్, కాశ్మీర్)
2. ఖగేన్ తాలూక్ దార్ (మానవ్ అధికార్ సంగ్రామ్, అస్సాం)
3. అనూపకుమార్ సింగ్ (ఛత్తీస్గఢ్)

- ఉపాధ్యాయులు, లాయర్లు, జర్నలిస్టులు, ఇతర తెలంగాణ ఉద్యమకారులు కలిసి సదస్సు రెండవ రోజున తెలంగాణ జనసభను 1998 జూలై లో హైదరాబాద్లోని రాణా ప్రతాప్ హాల్లో ఏర్పరిచారు.
- తెలంగాణ జనసభ అంబర్పేట్ లో బహిరంగ సభ నిర్వహించింది.
- ఈ సభ ఆహ్వాన సంఘానికి అధ్యక్షుడు - ఎం.టి. ఖాన్
- ఈ సభలోనే **'జన తెలంగాణ'** మాసపత్రికను కాళోజీ నారాయణరావు ఆవిష్కరించారు.

- ఈ మాసపత్రిక ఆవిష్కరణ అనంతరం కాళోజీ మాట్లాడుతూ తెలంగాణ వనరులను కొల్లగొడుతున్న కోస్తాంధ్ర పాలకవర్గాలకు 'క్విట్ తెలంగాణ' అనే నినాదాన్నిచ్చారు.
- తెలంగాణ జనసభకు అనుబంధంగా జహంగీర్ కన్వీనర్ గా 'తెలంగాణ కళాసమితి' ఏర్పడింది.
- తెలంగాణ కళాసమితికి కో-కన్వీనర్ గా ఉన్న బెల్లి లలితను కొంతమంది దుండగులు 1999 మేలో భువనగిరిలో హత్య చేశారు.

తెలంగాణ స్టూడెంట్ ఫ్రంట్

- తెలంగాణ స్టూడెంట్ ఫ్రంట్ 1998 అక్టోబర్ లో ఏర్పడింది.
- ఈ రెండు సంస్థలు సమిష్టిగా తెలంగాణ కోసం పోరాడాయి.

## తెలంగాణ జనసభ, స్టూడెంట్ ఫ్రంట్ ల ఉద్యమాలు

- కేశపట్నం (కరీంనగర్)లోని కల్వల ప్రాజెక్టు, కాకతీయ కాలువల మరమత్తు కోసం జనసభ నాయకత్వంలో 33 రోజుల పాటు రైతులు పోరాటం చేసి విజయం సాధించారు.
- పాలమూరులో సున్నం కొండారెడ్డి ఆగడాలకు వ్యతిరేకంగా తెలంగాణ జనసభ, తెలంగాణ స్టూడెంట్ ఫ్రంట్ పోరాడి బాధితులకు '4 లక్షల' నష్ట పరిహారం ఇప్పించారు.
- 2000 వ సంవత్సరంలో ఈ సంస్థలు ప్రజా 'చైతన్య యాత్రలు' పేరుతో తెలంగాణలోని గ్రామాలలో తిరిగి ప్రజలను చైతన్యం చేయడంలో ఎంతో క్రియాశీలక పాత్రను పోషించాయి.

## తెలంగాణ ఐక్య కార్యాచరణ కమిటీ

- తెలంగాణ ఉద్యమ భావాలు వ్యాప్తి కలిగిన ప్రజాసంఘాల నాయకులు కలిసి ఒక రాజకీయేతర సంఘాన్ని స్థాపించాలని భావించారు.
- ఆ దిశలో **పాశం యాదగిరి, హన్మండ్లు, చిక్కుడు ప్రభాకర్, ఆకుల భూమయ్య** ఆధ్వర్యంలో తెలంగాణ ఐక్యకార్యాచరణ కమిటీ 2006 ఆగస్టులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిర్భవించింది.
- ఈ తెలంగాణ ఐక్య కార్యచరణ కమిటీ లక్ష్యాలతో ఏకీభవించిన 32తెలంగాణ ప్రజాసంఘాల ఉద్యమ సంస్థలు భాగస్వాములయ్యాయి.
- తద్వారా ఐక్యకార్యచరణ కమిటి తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేసింది.

## పీపుల్స్ తెలంగాణ ఫౌండేషన్

- సామాజిక లక్ష్యంతో కూడిన ప్రత్యేక తెలంగాణ కావాలని భావించిన వారు సామాజిక వర్గాల భాగస్వామ్యాలతో కూడిన పీపుల్స్ తెలంగాణ ఫౌండేషన్ ను 2007లో స్థాపించారు.
- ఈ ఫౌండేషన్ స్థాపనలో సింహాద్రి, మల్లేష్, ప్రొ॥ సత్యనారాయణ, ప్రొ॥ విశ్వేశ్వరరావు తదితరులు కీలకపాత్ర పోషించారు.

## తెలంగాణ సంఘర్షణ సమితి

- 2006లో తెలంగాణ సంఘర్షణ సమితిని ఏర్పాటు చేయడంలో బెల్లయ్య నాయక్, ఎర్ర జాన్సన్, అద్దంకి దయాకర్లు క్రియాశీలక పాత్ర పోషించారు.
- ఈ సంస్థకు అనుబంధంగా తెలంగాణ విద్యార్థి సంఘమును ఏర్పాటు చేశారు.
- ఈ తెలంగాణ విద్యార్థి సంఘమునకు కన్వీనర్గా రాజారాం యాదవ్ ను నియమించారు.
- కరీంనగర్ లో 2006 నవంబర్ 4న ఈ సమితి బహిరంగ సభను నిర్వహించింది.
- కొండా లక్ష్మణ్బాపూజీ స్థాపించిన తెలంగాణ సాధన సమితి వేదిక, తెలంగాణ సంఘర్వణ సమితులు 2007 ఆగష్టులో ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ధర్నా నిర్వహించాయి.
- 2007 అక్టోబర్ 2న బేగంపేట విమానాశ్రయం వద్ద ప్లేన్ రోకో కార్యక్రమాన్ని నిర్వహించారు.
- కొండా లక్ష్మణ్ బాపూజీ వంటి పెద్దల ఆధ్వర్యంలో 2007 అక్టోబర్ లో 'గాంధీగిరి' కార్యక్రమం నిర్వహించారు.
- బెల్లయ్య నాయక్ అధ్వర్యంలో ఉడలమర్రి (ఆదిలాబాద్) నుండి ప్రారంభమైన యాత్ర తెలంగాణ వ్యాప్తంగా సాగి హైదరాబాద్ లోని గన్పార్క్ వద్ద ముగిసింది.
- ఈ తెలంగాణ సంఘర్వణ సమితి వరంగల్ లో 'యుద్ధభేరి' సభ నిర్వహించింది.

## వివిధ సభలు -భువనగిరి సభ

- 1997 మార్చి 8, 9వ తేదీలలో తెలంగాణా ప్రాంత ప్రజల బాధలను ప్రపంచానికి తెలియ చెప్పటానికి తెలంగాణా ప్రాంత ప్రజల బాధలను భువనగిరిలో సభను నిర్వహించారు.
- ఈ సదస్సు ప్రాంగణానికి నిజాంవ్యతిరేక పోరాటాల అమరవీరుల ప్రాంగణంగా నామకరణం చేశారు.
- ఈ సభకు 'దగాపడ్డ తెలంగాణ' గా నామకరణం చేశారు.
- రచయితలు, కవులు, కళాకారులు, అధ్యాపకులు, జర్నలిస్టులు కలిసి 'సాహితీ మిత్ర మండలి' గా ఏర్పడి ఈ సభను నిర్వహించారు.
- ఈ సభను కాళోజీ నారాయణరావు ప్రారంభించారు.

- ఈ సమావేశంలో తెలంగాణ భాషా సాహిత్యాల పైన మరియు రాజకీయ, ఆర్థిక రంగాలలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయముల పైన చర్చించారు.

**ఈ సభలో వివిధ మేధావులు ప్రసంగించిన భిన్న అంశాలు**

1. విద్యా, వైద్య రంగం - ప్రొ. జయశంకర్ సార్
2. తెలంగాణ వనరులు - పారిశ్రామిక కాలుష్యం - ప్రొ. జాదవ్ సార్
3. వలసీకరణ, ఉద్యోగాలు - ప్రొ. శ్రీనివాస్
4. తెలంగాణ ఉద్యమం, అవగాహన-గద్దర్, వెంకటేశ్వర్లు
5. భాషా సంస్కృతి, మీడియా - నందిని సిద్ధారెడ్డి
6. సాంఘిక సంక్షేమ రంగం - ప్రొ. ఘంటా చక్రపాణి
7. రిజర్వేషన్లు, వర్గీకరణ - డా|| మత్తయ్య
8. ఆదివాసి సమస్యలు - ప్రొ. బియ్యాల జనార్ధన రావు

- ఈ సభాసమావేశంలోనే బహుజన్ రిపబ్లిక్ పార్టీ అధ్యక్షుడు కె.జి.సత్యమూర్తి తమ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం డిమాండ్ చేస్తుందని పేర్కొన్నాడు.
- ఈ రెండు రోజుల సమావేశంలోనే తన ఉద్యమ పాటలతో బెల్లిలలిత తెలంగాణ వాదులు ఉద్యమంలో పాల్గొనే విధంగా ప్రేరేపించింది.
- ఈ విధంగా ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న 'బెల్లిలలిత'ను కొందరు గూండాలు అమానుషంగా చంపివేశారు.
- మార్చి 9వ తేదీన జరిగిన ఈ సభాసమావేశానికి నాగారం అంజయ్య అధ్యక్షత వహించారు.

## తెలంగాణ మహాసభ

- 1997 ఆగస్టులో దళిత బహుజన రాజ్య స్థాపనే లక్ష్యంగా 'తెలంగాణ మహాసభ ఏర్పడింది.
- మారోజు వీరన్న అజ్ఞాతంలో ఉండడం చేత తెలంగాణ మహాసభ బాధ్యతలను వి. ప్రకాశ్, డా॥ చెరుకు సుధాకర్‌తో పాటు ఇతర అనుయాయులకు అప్పగించాడు.
- 1997 ఆగష్టు 11న సూర్యాపేటలో 'ధోఖా తిన్న తెలంగాణ' పేరుతో సదస్సు జరిగింది.
- ఈ సదస్సుకు అధ్యక్షత వహించినది - డా॥ చెరుకు సుధాకర్
- ఈ సభలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర తీర్మానాన్ని ప్రవేశ పెట్టినవారు - వి. ప్రకాశ్
- 17 డిమాండ్లతో సూర్యాపేట డిక్లరేషనను డా॥ చెరుకు సుధాకర్ ప్రతిపాదించారు.
- ఈ సభ 'కుల' కోణంలో కోస్తాంధ్ర అగ్రకుల ఆధిపత్యాన్ని ప్రశ్నించింది.
- బహుజన కులాల నుండి వచ్చిన నాయకత్వమే తెలంగాణ ఉద్యమంలో నిజాయితీగా పోరాడగలదని ఈ సంస్థ విశ్వసించింది.

# వరంగల్ డిక్లరేషన్

- పార్లమెంటేతర వ్యక్తులు, శక్తులు మరియు విప్లవ పార్టీలు కూడా ప్రజల ప్రజాస్వామిక డిమాండ్ తెలంగాణను అర్థం చేసుకొని మద్దతునిచ్చారు.
- అనేక ప్రజాసంఘాలు కలిసి **'అఖిల భారత ప్రజా ప్రతిఘటన వేదిక'గా** ఏర్పడ్డాయి.
- ఈ **'అఖిల భారత ప్రజా ప్రతిఘటన వేదిక'** (ఆల్ ఇండియా పీపుల్స్ రెసిస్టెన్స్ ఫోరమ్) ఆధ్వర్యంలో 1997 డిసెంబర్ 28, 29న వరంగల్ లో సభ జరిగింది.
- ఈ సదస్సుకు అధ్యక్షత వహించినది - ప్రొ॥సాయిబాబా.
- ఈ సదస్సుకు **ప్రజాస్వామిక తెలంగాణ ఆకాంక్ష** అని నామకరణం చేశారు.
- ఈ సభలోనే గద్దర్ (ఏప్రిల్ 6న గద్దర్ పై కాల్పులు జరిగాయి) చాలా కాలం తర్వాత మరలా పాటలు పాడడం ప్రారంభించాడు.
- ఈ సభలోనే కాళోజీ వంటి కవులు & వివిధ సంస్థలు కలిసి 'వరంగల్ డిక్లరేషన్' ను విడుదల చేసారు.

## చైతన్య వేదిక

- వరంగల్ డిక్లరేషన్ ఇచ్చిన ఉత్సాహంతో 1998 ఫిబ్రవరి 14, 15 తేదీలలో 'చైతన్య వేదిక' ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలో సదస్సు జరిగింది.
- ఈ సదస్సులో తెలంగాణ స్థితిగతులపై, భవిష్యత్ కార్యాచరణ పై విస్తృతమైన చర్చ జరిగింది.